# శ్రీరామ శతకము

13296



శ్రీరస్తు.

శ్రీమత్స్వాహానాయనిపురనివాస

తూ. శా. వీ. రా. స్వామి శాస్త్రి గారి

ప్రియశిష్యుండగు,

పురాణాన్వయజనిత రామశర్మకవినామధేయప్రణీతంబగు

# శ్రీ రామ శతకము.

ఇది

సంగ్రహ రామాయణకథారూపంబై సకలజనపారాయ

ణోపయుక్తంబుగ వ్రాయబడి

షాడిపుర-గోవిందదాసకవివర్యునిచే పరిష్కరింపబడి

సుజనమనోరంజకమగు

కొందరు మతిమంతుల ద్రవ్యసహాయముచే

తిరుపతి పుండరీకనిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపబడియె.

తిరుపతి.

1913.

దీనివెల 0-1-0.

P. N. Press, Tirupati.—1913.

శ్రీరస్తు.

# శ్రీ రా మ శ త క ము.

కం॥ శ్రీవిఘ్నరాజదేవుని
భావంబునఁ బ్రస్తుతించి, భారతివిధిఁగొ
రీవామదేవు సిరిహరి
సేవించియుఁబద్యశతముఁ జెప్పెదరామా। 1.

కం॥ పోతన తిక్కన కవులను
నాతుగముగ మదినిఁగొలిచి యభినవరసమా
చాతుర్యపదముల మరఁగ
వాతాత్మజసేవఁజేతు వైభవరామా॥ 2.

కం॥ వందితముని యత్నించితి
సుందరవదనారవింద శుభఫలదానం
క్రందనపూజలకృపఁగను
ఛందశ్శాస్త్రంబుఁ దెలియఁ జాలను రామా॥ 3

కం॥ అమరత్రికాండముఁ దెలియక
గ్రమముగు యాంధ్రింబునందుఁ గవితాశక్తిన్
తమకృపఁ గనుగొనఁ గంటిని
కమలాసనవంద్యసర్వకారణరామా॥ 4.

కం॥ జన్మము నొందిన మొదలుఁగ
సన్మార్గముగానలేకఁ జడమతినైతిన్
సన్మానించుము త్తతి
చిన్మయమాత్రుండవీవు శ్రీరఘురామా॥ 5.

కం॥ అంతా రామమయంబని
మంతనమునశుద్ధిఁ జేసి మాధవనిన్నున్
చింతించుచుండువాఁడను
దంతీశ్వరవరదనీవు దయఁగనరామా॥ 6.

కం॥ తప్పులకుప్పలనైనను
గొప్పగునీనామమహిమఁ గూఁడినఁదొటన్
మెప్పించు నెల్లవారలఁ
దప్పిదములఁదలఁచవలదు దశరథరామా॥ 7.

కం॥ కేశవకరుణానిధిన
ర్వేశరవిసమానతేజ వేల్పులగతిధా
త్రీశ ననుఁ బ్రోవు నమ్మితి
మానముఁదలఁపోయకీవు మోహనరామా॥8

కం॥ నారాయణనీనామముఁ
పారాయణఁజేయువారు భవబంధములన్
నీరధిఁబొరలక నిరతము
గౌరవమగునీమకరుణఁ గాంతురు రామా॥ 9.

కం॥ మాధవసుజనమనోత్సవ
సాధుజనోద్ధారచక్ర చరణముురారీ
గాధింపకు వేఁడితిమధు
సూదననీస్మరణఁజేతు శుభకర రామా॥ 10.

కం॥ గోవిందదానవాంతక
భావింతుగునిన్నులోక పాలకుఁడంచున్
నావందనములనటువలె
సేవకసజ్జనవినోద చేకొను రామా॥ 11.

కం॥ విష్ణువని వెలసియుండిన
కృష్ణప్రియనీవునన్నుఁగృపఁగనుగొను రో
చిష్ణూయలంకరిష్ణూ
జిష్ణూనినునమ్మినాఁడ శ్రీకర రామా॥ 12.

కం॥ మధుసూఁదనమహా తేగుణ
బుధతోషణభవ్యసుగుణ భూషణసర్వా
యుధధారణమృదుభాషణ
సుధరంజనపలుకులాఁడఁ జూఁడుము రామా॥

కం॥ త్రిభువనవిక్రమశాలివి
శుభదాయివిదుష్కృతఘ్న మూర్త్యాకృతివై
ప్రభవించుచుండువాఁడవు
విభవోత్తమకానరమ్ము వేఁడితిరామా॥ 14.

కం॥ వామననామపరాత్పర
కామితసుత్రామవినుత కారణసీతా
రామానిను నమ్మినవా
రేమాత్రముబాధనొంద రిలలోరామా॥ 15.

కం॥ శ్రీధరమందరధరతే
జోధరభువనేశపూరు షోత్తమసుగుణా
రాధితవరఖడ్గధరా
క్రోధితదైతేయకంఠ కుంఠితరామా॥ 16.

కం॥ వినుతహృషీకేశాశ్రిత
మునిజనకామ్యార్థకల్ప మోహనభక్తా
వనవనజవిలోచనశ్రీ
వనితాహృదయేశయీశ వందితరామా॥ 17.

కం॥ వరపద్మనాభశుభకర
సురవందితసర్వలోక సుందరవరమం
దరగిరిధరమురహరశ్రీ
కరకరుణాకరుడవీవు కావుమురామా॥ 18.

కం॥ దామోదరమితభాషణ
కోమలహృదయాబ్జభ్రమర గుణసాగరనా
శామితములమరఁగూర్పఁగ
నీమానసమందుఁగరుణ నిలుపుము రామా॥ 19.

కం॥ సంకర్షణగరుడధ్వజ
పంకేరుహగర్భమాని పాలితయికనా
సంకటములెల్లఁదీర్చుము
శంకరనుతసర్వలోక శాసనరామా॥ 20

కం॥ వసుదేవదేవకీసుత
యసురాంతకయాదిదేవ యవ్యయపురుషా
యసమానశౌర్యనిధియీ
వసుమతినసుఁబ్రోవుదీన వత్సలరామా॥ 21.

కం॥ ప్రద్యుమ్నప్రీతివర్ధన
విద్యాధరనారదాది వినుతయశశ్రీ
హృద్యంతరాళసంస్థిత
ప్రద్యోతప్రకాశమాన ప్రణవసురామా॥ 22.

కం॥ అనిరుద్ధగరుడసిద్ధా
వనఘనవనమాలి దీన వందితమునిపా
వనచక్రధరణశుభగుణ
సెనకసురేశాదిమాని నన్నేలరామా॥ 23.

కం॥ పురుషోత్తమజగదీశ్వర
భరతాగ్రజవిశ్వరూప బ్రహ్మణ్యకరో
పరమాత్మ సత్యవాదన
వరతారకనామకనక వసనా రామా॥ 24.

కం॥ అధోక్షజ ప్రణవార్థగ
దాధరగంభీరనాభ దర్పకజనకా
సాధుమనోహరభక్తా
రాధక విశ్వేశ్వరాది రాజితరామా॥ 25.

కం॥ నరసింహపరంజ్యోతి
ర్మురహరసుగ్రీవవరద మునిసేవితశ్రీ
కరకంబుగ్రీవనిర్మల
ధరజాధిపకోమలాంగ తారకరామా॥ 26.

కం॥ అచ్యుతపురాణపురుషా
కుచ్చితమతినంచుఁదలప కుండఁగవలయుఁగా
వాచ్యాంతరంగభక్తు న
వాచ్యుని గా నెంచఁగీర్తి వడయవు రామా॥

కం॥ బలభద్రధృతిజనార్దన
విలయాంతకవిశ్వరూప విశ్వద్రుమకని
ర్మలనిర్వికారశాశ్వత
జలజాసనజనకమాత్మ చరితారామా॥ 28.

కం॥ దుర్ధర్షణాయుపేంద్రన
మర్ధానర్వాఘశమన మారుతినుత స
ర్వార్ధకసత్యపరాక్రమ
పార్ధప్రియయోగిహితాళి భవహరరామా॥29.

కం॥ హరిసర్వభూతసంస్థిత
శరణాగతరక్షకావి శారదపీఠాం
బరధర త్రిగుణాతీతా
జరామరణహీనహరాని సన్నుతరామా॥ 30.

కం॥ శ్రీకృష్ణనందనందన
ప్రాకృతమతుఁడైనఁగాని భావముసంశుగ్
నీకృతివఠియించిననే
యాకృతిగానైనఁజన్మ మందునెరామా॥ 31.

కం॥ ధరణిదశకంఠుబాధలు
మరిమిక్కుటమైనసురలు మానులుఁదమశుగ్
మొరవిన్నవించఁదశరథ
వరతనయుఁడవైనయట్టి వైభవరామా॥ 32.

కం॥ భాలుఁడవై కౌశికవర
శీలుఁడవైయనుజుఁగూడి సేవించిదయా
శాలుఁడవైయాగంబును
పాలించియసురులఁగూల్చు ప్రాభవరామా॥

కం॥ గౌతమమునిశాపంబున
నాతిశిలాభాతినుండ నవనీతలిపి

ఖ్యాతిగఁ బదధూళిఁ బడఁగ
నాతిగ నొనరించినట్టి నయగుణ రామా॥ 34.

కం॥ మిథిలాపతిసుతపరిణయ
వినికౌశికమౌనివల్ల విని వెంబడినా
యథపరిశీలతసుగుణా
న్నధియనుజునితోఁడ జనరిగి నెగడిన రామా॥ 35.

కం॥ శంకరుకోదండంబును
జంకక మహిఁ గూల్చి నీవు చతురమతుఁడవై
పంకజనేత్రను సతిని
శ్శంకతఁ జేకొన్నయట్టి సాహస రామా॥ 36

కం॥ కార్ముకమును విఱువఁగనే
నిర్మలుఁడగు జనకరాజు నీయనుజులకున్
ఊర్మిళ మొదలగు కన్యల
నర్మిలి నొసగినను గొన్న నరవర రామా॥ 37

కం॥ అటఁ గొన్నిదినములుండియుఁ
బటువిక్రముఁడైన జనక పతి ప్రీతిఁగ నీ
వటుఁ జనియుఁ బరశురాముని
కుటిలంబగు మతముఁ ద్రుంచు కోమల రామా॥

కం॥ కోసలపురిఁ జొచ్చఁగనే
వాసిగఁ బట్టాభిషేక వార్తవిని యుబల్
రోసమతి కైక నినువన
వాసివిఁ గమ్మన్నఁ బోవు వందిత రామా॥ 39

కం॥ కైకవరంబునఁ దశరథ
రాకొమరుఁడు వనికిఁ బంచి రాఘవ యనుచున్
వ్యాకులమున నీ విపమున
నాకము నీ తండ్రి చేరనాయెను రామా॥ 40.

కం॥ సీతాలక్ష్మణసహితుఁడు
భీతత్వము లేక ధృతి నభేద్యుఁడవై వి
ఖ్యాతిఁగ జనకుని కర్మము
నీతిగ నొనరించినట్టి నిర్మలరామా॥ 41.

కం॥ భరతుఁడు భూమండలమును
పరిపాలనఁ జేయుఁ దనక భావ్యమనుచుఁ దా
మొరలిడఁగఁ గరుణనీపద
సరసిజపాదుకలనిచ్చు సద్గుణరామా॥ 42.

కం॥ మునినాథుఁడగు నగస్త్యుని
ఘనమౌనాశ్రమముఁ జేరి గని మ్రొక్క ఘనం
బున వారి దీవనలఁ గొని
వనభూమిఁ జరించు శాంతవర్ధన రామా॥ 43.

కం॥ మృగవృక్షపూర్ణమయముగ
నగణితబహుపక్షిసముదయంబులతోఁ దన
తగ శోభిలు వనమందున
మగువయుఁ దమ్ముఁడును గొలువ మనలెడి రామా॥

కం॥ నీలావణ్యము గుణమును
చాలా పరికించి చూచి సంభ్రమమతియై

లీలలఁదేలఁగఁగోరిన
సూళిగఁ శూర్పణఖముక్కు గోసినరామా॥ 45

కం॥ ఆసఁగొనదానినాసికఁ
గోసి యమానితనుఁజేయఁ గోమలియిమ్మై
బాసితనవారిఁజేరఁగ
రోసముఁబుట్టఁగొన్న జ్ఞానరూపక రామా॥ 46.

కం॥ ఖరదూషణాదిదైత్యులు
నరణేక్షవిసాహసమున జనుఁదేరఁగనీ
వరసియునాపంక్తిగాలను
మారియించినశౌర్యఘుస్య దవ్రుఘు రామా॥

కం॥ వారలుయమపురిఁజేరఁగ
సారమతిఁదలచిదలచి చనుదెంచిమహా
శూరుఁడగు రావణునకుఁ
దీరుగశూర్పణఖ చెప్ప నీస్థితిరామా॥ 48.

కం॥ వినిదశకంధరుఁడయ్యెడ
ఘనుడగుమారీచుతోడఁ గలసియపుడు దా
మునివేషధారుడై వన
మునుఁజొచ్చెను నీకళత్రమునకై రామా॥ 49.

కం॥ మారీచుఁడుమాయామృగ
మైరాజిలినటికినెదుట మాయలఁబన్నఁగ
నారీమణికోరినయా
సారంగముచెంటనేగు నద్గుణరామా॥ 50.

కం॥ ఆమృగము వెంటనీ వృగి
నేమఱకయ యేగుదెంచి యేపటివనిలో
నామారీచుని ద్రుంచిన
కామితఫలదాతవైన ఘనతర రామా॥ 51.

కం॥ తమరాకఁ జూచుచుండఁగఁ
క్రమముగ సౌమిత్రియనుచుఁ గన శబ్దమటన్
విమలాత్మ విన్న మాత్రము
రమణియు విభ్రమముఁ జెందె రఘుకులరామా॥

కం॥ ఇరవుఁగ నీతమ్ముని నీ
కొరకై ధరణిజయుఁ బంప కుటిలాత్ముండౌ
సురరిపుఁడు సీతఁ గొనిచను
టరసి కినిసి పోరెనాజటాయువు రామా॥ 53.

కం॥ ఆజినిజటాయు ప్రౌఢియు
నోజముడిగి యవనియందు నొఱలుపడియుఁ దా
నీజన్మ విడుచుతఱిన్
బూజించుచుఁ బుణ్యపదముఁ బొందెను రామా॥

కం॥ సౌమిత్రితోడఁ గూడియు
భూమిజనట వెదకి గహన భూమిని కలయన్
కామించి చూది కానక
భామకొఱకుఁ దాపమొందఁ బొల్పను రామా॥

కం॥ ఎచ్చోటనైన నఁగాంచక
విచ్చలవిడిఁ దిరుగుచూడ విబుధులమదిలో

నచ్చెగుపుఁ నండఁగుండుచు
విచ్ఛిన్నమునఁబుఁ గోఁడ వెలసిన రామా॥ 56.

కం॥ వనభూమిని చరియింపఁగ
ఘనలఁజటాయువుని గాంచి కడ తేర్చిమహా
వినయమతినాంజనేయుని
కనిఁ ట్టసురార్చి తాఖగధ్వజరామా॥ 57.

కం॥ హనుమంతునిసఖ్యముతో
మనమునఁజింతలను బాసి మారుతికథలన్
విని విస్మయంబునొందియు
నినసూనుని బ్రీతినాదరించినరామా॥ 58.

కం॥ రవిపుత్రుని ప్రేరణచే
నవిరళమతి వాలితోఁడ నాలంబునకున్
దివిజులుఁ గొనియాడఁగఁ జని
భువిజముమాటుగను వాలిఁ బొరిగొనురామా॥

కం॥ తారనుగొనిరవిజుఁడుపురిఁ
జేరిమహాప్రాజ్ఞుఁడగుచు సీతను వెదుకన్
ధీరులగు హనుమదాదుల
ధారుణినెల్లెడలఁబంపె దశరథరామా॥ 60.

కం॥ మారుతిదక్షిణమునఁగల
పారావారంబుఁ దాఁటి బడబాగ్నివలెన్
దారావణుపురిలంకినిఁ
బోరాములఁబెట్టిలోనఁ బోవడె రామా॥ 61.

కం॥ ఆలంకాపురిఁజొచ్చియు
మేలిమితనరూపమణచి మిక్కుటముతోఁదా
లాలితసూక్ష్మపురూపము
దాలిచి జనకజను వెదికె దక్షత రామా ॥ 62

కం॥ లంకాపురమందిరముల
జంకకఁబరికించిగాంచి జనకజలేమిన్
లంకేశునిభవనమును
శ్శంకతవెనుకంగఁజేయఁ జాలినరామా॥ 63

కం॥ రావణుసతిలావణ్యముఁ
బావనిపరికించిచూచి బహుభంగులఁదా
నావెలదికాదటంచును
నావలవెనుకంగఁబోవ నంపినరామా ॥ 64

కం॥ పురమందునఁగానకయా
సురశత్రునశోకవనము జొచ్చెహనుమండా
సరసుఁడుహనుమంతుఁడునీ
కరుణావిశేషంబువలన ఘనమతిరామా॥ 65.

కం॥ ధరణిజలేమినియొకనా
నరనాథుఁడుగూలు వెనుక దనుజుఁడుగూలున్
తరణిజుఁడుగూలునట వా
నరులుంగూలుదురటంచు ననుకొనెరామా ॥ 66

కం॥ మతిఁజింతఁజేయునపుడట
నతిభీషణగాత్రలైన నాతులమధ్యన్

వెతనొందెడుసీతనా మా
రుతిగాంచెదనఫ్రార్థ్యపుణ్యరూపతరామా॥ 67.

కం॥ కనికొన్ని మాటలాడియు
మనమునసానంద మొంది మహీసుతముద్రన్
కొని యావనమెల్లనుతాఁ
బనిపడిఁజెఱపండెనీదు భక్తుఁడురామా॥ 68.

కం॥ వనినాశనంబుఁజేయఁగ
ఘనులగురక్కసులువచ్చి కడునిష్ఠురులై
ఘనసాయకంబు లేయఁగఁ
దనకరతాడనముచేన దల్చెడిరామా॥ 69.

కం॥ అలోకఁగొందఱసురులు
శూలాయుధపాణులగుచు స్రుక్కించంగా
కాలోచితముఁగబావని
జాలరియయిపట్టువడడె జానకిరామా॥ 70.

కం॥ కట్టుఁబడియసురనాథుకు
ముట్టడిఁఁజేర్పసుర ముఖ్యుడువలువల్
చుట్టియువాలంబునఁదా
ముట్టించగఁజేసెనగ్ని మూర్ఖుఁడురామా॥ 71.

కం॥ ఈశిఖఁగాల్చియుఁద్రిప్పిన
నావాలంబాతఁబొందియసురులయిండ్లన్
పావకునకర్పణంబిడి
దావార్ధినిశీఘ్రగతిని దాటెడిరామా॥ 72.

కం॥ వచ్చిమహాసంభ్రమమున
నచ్చోకథలన్ని దెలిపి యవనిజముద్రన్
యిచ్చిననానందించియు
మెచ్చవెమహనీయయప్రమేయారామా॥73.

కం॥ ఇనసుతుడును పవనజుడును
ఘనుడును పేణుండునీల గజగవయులునా
వనచరులగూడివననిధి
కినివచ్చినయట్టివికట కిల్బిష రామా 74.

కం॥ సాగరునిమార్గమిమ్మని
మేగతి వేడినను దాని యివ్వకయున్నన్
వేగమునవిల్లుఁగొననా
వేగమునకువనధివచ్చి వేడదె రామా॥ 75.

కం॥ వంతెనఁగట్టుటపొమ్మ
న్నంతన్ వానరులుశిలల నద్దుగఁబరువన్
వింతగసేతువదయ్యెను
కొంతానినుఁబొగడవిధికి సాధ్యమురామా ॥

కం॥ రావణుతమ్ముడుశరణని
నీవద్దకునేగుదెంచు నిర్మలమతినిన్
భావించియభయమిచ్చియు
సేవలుగైకొన్నయట్టి శివనుతరామా॥ 77.

కం॥ లంకాధిపుమర్మములను
బింకములేకుండఁగా వి భీషణుదెల్పన్

పొంకమునవినియునసురుల
బింకకఁబరిమార్తునని జగదభిరామా 78.

క॥ అంగదునిలంకనాథుని
చెంగటకుఁబంపి సంధి సేయుమనఁగఁదాఁ
బొంగుచునబ్ధిని దాటుచు
జెంగున రావణుని జేరె శ్రీరఘురామా॥ 79.

క॥ వేగముఁ బ్రాజ్ఞుండయి వె
వ్యోగగవర్ణించిచిమ్ము విచ్చలవిడిగఁ
దూరియుఁబిక శరణముమని
తారానందనుడుఁబల్కెఁ దప్పక రామా॥ 80.

క॥ శరణందునరామునిభూ
వరుఁడందునరణమునందు వధియింపని నా
వర మేటికి పుర మేటికి
ధర యేటికటంచుఁబల్కెఁ దైత్యుఁడు రామా॥ 81

క॥ పోరుననేమ్ములినొందినఁ
శేరుడుఁగైవల్యపదవి శ్రీరఘువరునిఁ
ఘోరశరాహతుఁ జేసిన
నా రాముని నేలుకొందు ననడే రామా॥ 82.

క॥ అంతటనంగదుడునునీ
చెంతకుఁజనుదెంచి వాని చెడ్డగుణములన్
వింతగను విన్నవించినఁ
బంతముగాఁ దురముఁ జేయఁ బల్కెన రామా॥

కం॥ వానరసేనఁ గిమ్ముఁగ
కానఁగఁ గోపురము నెక్కఁ గడుగర్వమునఁ
పూనియుఁ గోదండముఁ గొని
మాణిక్యస్థగితమకుట మడచిన రామా॥ 84.

కం॥ దురమారంభముఁ జేసియు
సురశత్రులు వానరాది శూరవరులు జ
ర్జరితంబుగ ననిఁ జేయఁగఁ
బురుహూతునివైరి చేరెఁ బోరికి రామా॥ 85.

కం॥ మాయాయుద్ధముఁ జేయుచు
సాయకములు గ్రుమ్మరించి సదృశరహితతఁ
మ్రోయించె శంఖనాదము
వేయువిధంబులను గగనవీధిని రామా॥ 86.

కం॥ ఈరీతి నుండి దైత్యుఁడ
పారంబుఁగ నాగపాశబద్ధులఁ జేయఁ
నారదుఁ డా మోడఁ గరుడునిఁ
గోరుండని చెప్పిపోఁడె గొబ్బన రామా॥ 87.

కం॥ విహగేంద్రునిఁ దలచిన యా
యహిపాశములన్ని విడిచి యసురునిఁ ద్రుంచఁ
యహినాథునియంశుండగు
మహనీయుని లక్ష్మణునిన మర్చిన రామా॥ 88.

కం॥ సౌమిత్రి యింద్రజిత్తును
సామర్థ్యముఁ జూపి గెలువఁ జాలక యపుడుఁ

రామానినుమదినిడుకొని
నీమంబునశరముతేయ నీల్గడెరామా॥ 89.

కం॥ కృత్రిమమతియగుదైత్యుఁడు
శత్రుని౯బరిమార్పుటకువి చారముతోడ౯
ధాత్రీందనయనుజూలేపియు
నీత్రాణనుద్రుంచరాయ నే౯ శ్రీరామా॥ 90.

కం॥ రామవిభుజయింపగనా
కామునివైరికినికాదు కమలావళికి౯
కోమలినిచ్చియుశరణముఁ
బామరవేడుమనియతనుపల్కెడరామా॥ 91॥

కం॥ పలికినవాగ్రహముననవి
ములుకులవలెదోఁచిఖడ్గ మునుదూయఁగనే
ఖలువాదమేలననుచును
బలియుఁడునాయుద్ధమునకె బనిఁగొనెరామా॥

కం॥ ఘటకర్ణుఁడుగర్జనతోఁ
బటువిక్రముశాలియగుచుఁ బవరముఁజేయ౯.
నిటలాక్షునివలెమండుచుఁ
దటుకునఁదాశపుఁద్రుంచు దశరథరామా

కం॥ అందఱునీల్గుటవినిమదిఁ
గుందుచుఁగడుశౌర్యరోష కుంజరుడగుచు౯
అందుకొనిమఱిశక్తిని
సంధించడె యనుజమీద సమయఁగఁరామా

కం॥ దనుజుని కోలకనుజుఁడుఁబడ
ఘనమగుశోకాబ్ధిఁదేల గాఁగనుఁగొనియా
యనిలసుతుండయ్యెడఁజను
మనుపనుసంజీవియనుచు మదినిడిరామా॥95

కం॥ సంజీవికరణిశైలము
నంజనసుతుఁడటకుఁదెచ్చి నంతటనపుడా
సంజీవికరణికాంతిని
సంజీవితుఁడయ్యెఁదీవి శారదరామా॥ 96.

కం॥ జీవించినలక్ష్మణుఁగని
భావంబునఁబరితపించి పాతాళమునన్
కావించెహోమగుండము
దావానలధూమమెగయ దైత్యుఁడురామా॥

కం॥ ధూమంబెగయఁగఁగపివరు
లామార్గముఁబట్టిపోయి యసురులనెల్లన్
భూమిఁబడవేసిహోమము
నేమరుటకువానిమగువ నీడ్చిరిరామా॥ 98.

కం॥ అంతటదశకంఠుఁడుకా
లాంతకుఁడై శరములేయ నవలీలఁదవీ
డెంతనిరావణునప్పుడు
పంతంబునఁగూల్చినట్టి బలియుఁడరామా॥99.

కం॥ అసురునిఁద్రుంచియుశరణను
నసమానప్రతిభుభక్తు నాలంకపురా

జనమెుప్ప నధిపుఁ జేసియు
యనముని భీషణునకిచ్చు నభినుత రామా॥100.

కం॥ సీతను గైకొనిచనుతరి
భూతముగా రావణుండుఁ బొడగనినయంతన్
ప్రీతిగ శివుని ప్రతిష్ఠను
చేతో మోదంబుతోడఁ జేసిన రామా॥ 101.

॥కం॥ సీతకుమునుఁ జేసినపను
లేతెంచుచుఁ జూపుచు వలీముఖసమితిన్
మీతోడఁ గూర్చుకొనిచన
నీతియనియయోధ్యఁ జేరు నృపతీ రామా॥102.

కం॥ భరతుడు మీదర్శనమునఁ
బరమానందమును పొంది ప్రార్థించి మిమున్
ధరఁ బాలనంబుఁ జేయఁగ
స్మరియించిన కరుణఁ జూచు సదమల రామా॥

కం॥ తమరియ్యకొని వసిష్ఠునిఁ
గ్రమముఁగ రప్పించి కపులు గంగాదిజలం
బమరఁగఁ దెచ్చిన యభిషే
కము నీ వ్రెనరించుకొన్న ఘనుడవు రామా॥

కం॥ అంతట శృంగారములో
సంతోషముతోడఁ గూడి సరగ నయోధ్యన్
సుంతైన లోపముంచక
వింతగఁ బాలింపనీవు వెలసిన రామా 105.॥

కం॥ ధరనుపురాణాన్వయసుం
దరకాశ్యపగోత్రవిమల ధన్యచరిత్ర శ్రీ
వరరామశర్మ నిర్మిత
స్థిరశతకంబిప్పుగొనుము శ్రీరఘురామా॥ 106.

కం॥ ఇహపరసాధనయుతముగ
మహిజనపఠనీయకముగ మదిరంజిలగా
యహినాథశయన వ్రాసితి
మహనీయా బ్రోవనయ్య మాధవరామా॥ 107

కం॥ రవిశశితారకయుతమై
భువిలోనిదిపుణ్యపురుష పూజ్యోచితమై
ప్రవిమలశాశ్వతనుతమై
శివవందితజేయుమయ్య శివసఖరామా॥ 108.

గద్య

ఇది, శ్రీమత్పాపానాయని పురవరాధీశ మల్లికార్జున కరుణా
విశేష పౌరాణికశంశపయః పారావార రాకాసుధాకర
కాశ్యపస గోత్రాశ్వలాయనసూత్ర కృష్ణయామాత్య
సుపుత్ర వీరాస్వామిశాస్త్రి ప్రియశిష్య సుజన
విధేయ రామశర్మ నామధేయ ప్రణీతం
బైన శ్రీరామశతకంబనుగ్రంధ
మానందుసర్వంబునేకా
శ్వాసము.

---

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా ప్రకృతేస్స్వభావాత్ కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి.

శ్రీ సీతాలక్ష్మణభరతశత్రుఘ్న హనుమత్సమేత శ్రీ రామచంద్రార్పణమస్తు.

---

ఉ॥ శ్రీరఘురామునంకితము - నేసి పురాణము రామశర్మ కిం।
గారపు బత్తిఁ బద్యశత - కంబొనరించెను చూచినాఁడ నే
నెం। తోరహియించి మించు నవి - తొల్త టికైత తెలుం
గుగా నదా । నేరిచి యింక మీద ధర-ణీస్థలిఁ జేయుత
మిట్టి పొత్తముల్॥

తిరుపతి,
9—7—13 } పూడిపెద్ది-లింగమూర్తిపంతులు,
విశాఖపట్నం.

◀ శ్రీరస్తు. ▶

ఆంధ్రపాఠకులారా,

మా యొద్ద క్రింది గ్రంథములు సరసమగు ధరలకు అమ్మకమునకు గలవు.

శ్రీమదాంధ్ర మహాభారతము [illegible] గ్రంథము [illegible] 3-4 [illegible] [illegible] ప్రతి వెల రు. 2-8-0 మాత్రమే.

[illegible] ప్రతి ఒక్కొక్కటికి వెల రు. 0-8-0 అణాలు. [illegible] 10 అణాలకే యిచ్చెదము.

[illegible] గ్రంథము [illegible] [illegible] కలవు,

ఈ గ్రంథములు కావలసినవారు, [illegible] [illegible] [illegible] వ్రాసి తెప్పించుకొనవచ్చును.

[illegible],

[illegible]